July 2018

జూలై 2018

*Rights without duties make anarchy Duties without rights make slavery*

- Francis Bacon

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## యూనియన్ డే సందర్భముగా
## బ్యాంకింగ్ రంగ కార్మికలోక పోరాటయోధునికి సమాజ సేవతో ఘన నివాళి



**యూ**నియన్ డే సందర్భంగా మన ప్రియతమ దివంగతనేత కీ॥శే॥ కా॥వై.తారకనాథ్‌గారికి జూన్ 20వ తేదీ 2018 ఉదయం 10 గంటలకు మన యూనియన్ అధ్యక్షులు కా॥యన్.రాధాక్రిష్ణన్ ఆధ్వర్యంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ప్రధాన కార్యాలయంలో ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భముగా హైదరాబాద్ లోకల్ హెడ్ ఆఫీస్ కాంపౌండ్‌లోని యల్.హెచ్.ఒ., హైదరాబాద్, హైదరాబాద్ మెయిన్ బ్రాంచి, కమర్షియల్ బ్రాంచి, NRI బ్రాంచి, SCAB, CPPC యూనిట్స్ స్థానిక కార్యదర్శులు, సభ్యులనుద్దేశించి మన యూనియన్ అధ్యక్షులు కా॥యన్.రాధాక్రిష్ణన్‌గారు మాట్లాడుతూ యూనియన్ డే సందర్భముగా సభ్యులందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పలు సామాజిక సేవా కార్యక్రమములలో విరివిగా పాల్గొనడం అభినందనీయమన్నారు.

అమరజీవి కా॥తారకనాథ్‌గారి స్మృతిలో ఆయన ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా మన యూనియన్ నడుస్తోందని, ఆయన ఆదర్శాలు సదా ఆచరణీయం అని పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక చరిత్రకే గర్వకారణంగా నిలిచిన మేడే (మే 1వ తేదీ) కార్మిక దినోత్సవంలాగానే జూన్ 20వ తేదీన మనం యూనియన్‌డేను జరుపుకోవడానికి కా॥తారకనాథ్‌గారి పోరాటశైలే కారణమన్నారు. 1886 మే 1వ తేదీన 8 గంటల పనికోసం చికాగోనగరం 'హే' మార్కెట్‌లో పోరాటం చేస్తూ పోలీసుల కాల్పులలో నేలకొరిగిన కార్మికుల స్మృతిలో ఈనాటికీ ప్రపంచవ్యాప్తంగా కార్మికులు మేడేను స్ఫూర్తిదినంగా జరుపుకొంటున్నారని, అలాగే మన యూనియన్ ఐక్యత కోసం, సభ్యుల ప్రయోజనాలు కాపాడటం కోసం సైద్ధాంతిక పోరాటం జరుపుతూ యూనియన్ సమావేశంలోనే తుదిశ్వాస విడిచిన మన ప్రియతమ నాయకుణ్ణి స్మరించుకోవడానికి మరియు ఆయన జ్ఞాపకార్థం యూనియన్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు జూన్ 20వ తేదీని యూనియన్‌డేగా జరుపుకుంటున్నామన్నారు.






ఈ సందర్భముగా కా॥ తారక్‌నాథ్‌గారు తరచూ సందర్శించుకున్న కందస్వామి లేన్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చాదర్‌ఘాట్ సాయిబాబా ఆలయంలో పేదలకు అన్నదానం చేశారు.

యూనియన్‌డే సందర్భంగా సభ్యులంతా యూనియన్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ కార్యక్రమంలో భాగంగా పలు సామాజిక సేవా కార్యక్రమములు రెండు సర్కిళ్ళలోనూ పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. అమరావతి ఎల్. హెచ్. ఓ. లోని కామ్రేడ్స్ అందరూ కలిసి మూసాపేటలోని సాయి ఆదర్శ్ ఫౌండేషన్‌కు రిఫ్రిజిరేటర్ అందజేశారు.

ఈ సందర్భముగా యూనియన్ సభ్యులు హైదరాబాద్ మరియు అమరావతి సర్కిళ్ళ వ్యాప్తంగా కా॥తారకనాథ్‌కు ఘనంగా నివాళులర్పించి పలు సమావేశాలను ఏర్పాటు చేసి మరెన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను వివరంగా పొందుపరుస్తున్నాము.











## హైదరాబాదు, సికిందరాబాద్ రీజనల్ ఆఫీస్‌లు














| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| బంజారాహిల్స్ | జీవనోదయ అనాథ విద్యార్థి గృహంలో ఆర్ఓ వాటర్ ప్యూరిఫైయర్‌ను అందచేశారు. |
| మేడ్చల్ | ఆశ్రయ వృద్ధాశ్రమంలో బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. |
| | ఆశ్రయ చిల్డ్రన్ హెూమ్‌నందు ఎల్ఇడి బల్బులను అందచేశారు. |
| కూకట్‌పల్లి | డిజైర్ సొసైటీలో పిల్లలకు 2 అల్మరాలు, ప్రెజర్ కుక్కర్, 80 దుప్పట్లు విరాళంగా అందచేశారు. |
| నాచారం | సాధన మానసిక వికలాంగుల సంస్థలో పిల్లలకు ఇన్‌సెక్ట్ రిపెల్లెంట్‌లు, పెద్ద గ్రైండర్, వంట సామాగ్రి అందచేశారు. |
| చార్మినార్ | ప్రభుత్వ అంధ బాలుర పాఠశాలలో విద్యార్థులకు వాటర్ డిస్పెన్సర్‌ను అందచేశారు. |
| | ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. |
| రాజేంద్రనగర్ ఎన్ఐఆర్‌డి, ఎన్ఐఆర్‌డి క్రాస్ రోడ్, కాకతీయనగర్ | 'స్పందన' పాఠశాలలో మానసిక వికలాంగులకు నోటు పుస్తకాలు, పెన్సిళ్ళు, బియ్యం, పప్పులు మరియు వాటర్ డిస్పెన్సర్‌ను పంపిణీ చేశారు. |
| హిమాయత్‌నగర్ | శ్రీగురు సంకల్పంలోని మానసిక వికలాంగులకు ఫిజియోథెరపీ పరికరాలు అందచేశారు. |
| మాదాపూర్ | చావడి చైల్డ్ వెల్ఫేర్ సొసైటీలోని పిల్లలకు దుప్పట్లు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. |
| దిల్‌సుఖ్‌నగర్ | లాలన ఫౌండేషన్‌లోని విద్యార్థులకు 10 బంకర్ కాట్స్, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. |
| | స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్‌లో విద్యార్థులకు మిక్సీ, 9 ఇనుప మంచాలు, 3 ఇనుప రాక్‌లు, వాటర్ ప్యూరిఫైయర్ అందచేశారు. |
| | కీర్తన ఫౌండేషన్‌లో అనాథ విద్యార్థులకు యూనిఫారమ్‌లు, పుస్తకాలు, స్టేషనరీ, వాటర్ ప్యూరిఫైయర్, బ్యాగులు, 10 సీలింగ్ ఫ్యాన్‌లు అందచేశారు. |
| సికింద్రాబాద్ | కమలమ్మ వెల్ఫేర్ ఆర్గనైజేషన్‌లో వృద్ధులకు బియ్యం బస్తాలు, నిత్యావసర సరుకులను చిరునవ్వు అమన్ రైన్‌బో ఆడపిల్లల హెూమ్‌లో రిఫ్రిజిరేటర్, వెట్ గ్రైండర్ అందచేశారు. |

# వరంగల్, నిజామాబాద్, నల్గొండ రీజనల్ ఆఫీస్‌లు











| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| మహబూబాబాద్ మరియు వరంగల్ రూరల్ రీజియన్ యూనిట్లు | మహబూబాబాద్ జిల్లా స్థానిక ఆసుపత్రికి రెండు వీల్ చైర్స్ విరాళంగా ఇచ్చారు, మరియు రోగులకు పండ్లు పంచి పెట్టారు. |
| మహబూబాబాద్ | మహబూబాబాద్ ఐ.జి.చౌక్ బ్రాంచిలో లోకల్ యూనిట్ల సభ్యులందరూ సమావేశమై కా॥ వై.తారకనాథ్‌గారికి నివాళులర్పించారు. |
| వరంగల్ రీజనల్ ఆఫీస్ (అర్బన్) | అతిధి మానసిక వికలాంగుల ఆశ్రమంలో 4 క్వింటాళ్ళ బియ్యం విరాళంగా ఇచ్చారు. |
| | వరంగల్ మెయిన్ బ్రాంచిలో పనిచేస్తున్న కా॥టి.రాము ఒకరిని ఒక సంవత్సరంపాటు దత్తత తీసుకుని వారికయ్యే ఖర్చును అందచేశారు. |
| నిజామాబాద్ | రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| అదిలాబాద్-నిర్మల్ | "మన అమ్మ వృద్ధాశ్రమం" నందు బ్లూ స్టార్ వాటర్ డిస్పెన్సర్ మరియు అనాథ పిల్లలకు పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేశారు. |
| అదిలాబాద్ లోకల్ యూనిట్లు | బాలసదన్‌లోని చిన్నారులకు పుస్తకాలు, బ్యాగులు, దుస్తులు, దోమతెరలు, పాదరక్షలు పంపిణీ చేశారు. |
| ఖానాపూర్ | పేద మరియు అనాథ పిల్లలకు నోటు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు అందచేశారు. |

| | |
|---|---|
| ఖమ్మం | ఖమ్మం బ్రాంచిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| | వికలాంగులైన విద్యార్థులకు ఆహార పొట్లాలు, బ్యాగులు పంపిణీ చేశారు. |
| ముత్తంగి | టంగుటూరి అంజయ్య స్మారక ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. |
| కోదాడ, కోదాడ టౌన్ | శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో 100 కేజీల |
| జి.పి.కాంప్లెక్స్, కెఎమ్ఎమ్ క్రాస్‌రోడ్ | బియ్యం బస్తా అందచేశారు. |
| టి.జి.పాలెం, త్రిపురారం, మునగాల | ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. |
| చీవెళ్ళ, మేళ్ళచెరువు | రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| కరీంనగర్ | ప్రభుత్వ అంధుల పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, బ్రెయిలీ లిపి పేపర్లు పంపిణీ చేశారు. |

## విజయవాడ రీజనల్ ఆఫీస్




































| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| విజయవాడ | రక్తదాన శిబిరం నిర్వహించారు. నూతన జీవన్ భవన్ కేంద్రంలో మానసిక వికలాంగులైన పిల్లలకు, పెద్దవాళ్ళకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| అవనిగడ్డ | ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. |
| హనుమాన్ జంక్షన్ | వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| మచిలీపట్నం | వృద్ధాశ్రమంలో ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. |
| మోపిదేవి | ప్రభుత్వ బాలుర, బాలికల హాస్టల్‌కు ఫ్యాన్‌లు విరాళంగా అందించారు. |
| నిడుమోలు | ప్రభుత్వ పాఠశాలలో స్వీట్స్ పంపిణీ చేశారు. |
| పటమటలంక | పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. |
| S.C. రైల్వే | పేదలకు పండ్లు, బిస్కెట్లు పంచారు. |
| తేలప్రోలు | అనాథ శరణాలయంలో పుస్తకాలు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. |
| భీమవరం | పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| బుట్టాయిగూడెం | పేదలకు స్వీట్లు పంచారు. |
| చింతలపూడి | స్థానిక పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేశారు. |
| దేవరపల్లి | ప్రభుత్వ పాఠశాలలో పెన్నులు పంపిణీ చేశారు. |
| ధర్మాజీగూడెం | విద్యార్థులకు నోటు పుస్తకాలు, షూస్ పంపిణీ చేశారు. |
| మార్కాపూర్, ద్వారకా తిరుమల | విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. |
| ఏలూరు | వృద్ధాశ్రమంలో పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. |
| జంగారెడ్డిగూడెం టౌన్ మెయిన్ | విద్యార్థులకు బ్యాగులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. |
| | అమ్మ, నాన్న వికలాంగుల సేవా సమితిలో నిత్యావసర సరుకులను అందచేశారు. |
| జువ్వలపాలెం | విద్యార్థులకు నోటు పుస్తకాలు, కంపాస్ బాక్స్‌లు అందచేశారు. |
| కొయ్యలగూడెం | ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. |
| లింగపాలెం | ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. |
| మొగల్లు | ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. |
| నర్సాపూర్ | వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| పాలకొల్లు సెంటర్ | సరస్వతి శిశుమందిర్‌లో–ఫ్యాన్‌లు విరాళంగా అందచేశారు. |
| సీతారామపురం | ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంచిపెట్టారు. |
| ఉండి | పేదలకు బ్రెడ్ పంచిపెట్టారు. |
| వీరవాసరం, మత్స్యపురి, రాయకుదురు | స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. |

# విశాఖపట్నం రీజనల్ ఆఫీస్
















| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| విశాఖపట్టణం | కేర్ & లవ్ ఫౌండేషన్‌లోని వికలాంగులకు నిత్యావసర సరకులను, 3 ఫ్యాన్‌లను, కుట్టుమిషన్, శానిటరీ న్యాప్‌క్లీన్లను అందచేశారు. |
| | లాయల్ ఫౌండేషన్‌లోని వృద్ధులకు, వికలాంగులకు స్టీల్ మంచము, 6 కుర్చీలను అందచేశారు. |
| | ప్రజ్వలవాణి ఫౌండేషన్‌లోని అనాధలకు 2 కుట్టుమిషన్లు, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. |
| | ఎ.యు.ప్రైమరీ స్కూలు విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్ళు పంపిణీ చేశారు. |
| | ఆసరా ఫౌండేషన్ వృద్ధాశ్రమం వారికి ఆర్.ఒ. మంచినీళ్ళ ప్యూరిఫైయర్ అందచేశారు. |
| | అక్కయ్యపాలెం బస్‌స్టాప్ మరియు ఎ.యు.స్కూల్ బిల్డింగ్ పునరుద్ధరణ చేసారు. |
| సబ్బవరం, రాంపురం, కోడూరు | నారపాడు ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు వ్రాత పుస్తకాలు, స్టేషనరీ వితరణగా అందచేశారు. |
| విజయనగరం | హెచ్.ఐ.వి.సోకిన మహిళలకు పౌష్టికాహారమును అందించి మరియు వారికి 2 ఫ్యానులను అందచేశారు. |
| | ప్రేమ సమాజంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| పాలకొల్లు మార్కెట్, గోపురం మెయిన్ రోడ్, పూలపల్లి, యలమంచిలి | సరస్వతి శిశుమందిర్‌నందు రెండు స్టాండ్ ఫ్యాన్లను పంపిణీ చేశారు. |
| శ్రీకాకుళం, శ్రీకాకుళం ఎ.డి.బి. బాతువ, రాజం | రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| | బ్యాంకులోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి దుస్తులు అందచేశారు. |
| | వృద్ధాశ్రమంలో నిత్యావసరములు పంపిణీ చేశారు. |
| | ప్రభుత్వ పాఠశాలకు ఫ్యాన్లు పంపిణీ చేశారు. |

# రాజమహేంద్రవరం రీజనల్ ఆఫీస్






















| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| రాజమహేంద్రవరం (అర్బన్) | కస్తూరిబా అనాధ ఆశ్రమంలోని వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. |
| రాజానగరం | ఎం.పి.పి.స్కూలుకు ఒక సీలింగ్ ఫ్యాన్‌ను అందచేశారు. |
| అమలాపురం, బ్యాంక్‌స్ట్రీట్, కొంకపల్లి, పేరూరు, మొబర్లిపేట, ఎన్.టి.ఆర్.మార్గ్, బండారులంక, చెయ్యేరు, ముక్కామల, అయినవిల్లి, అల్లవరం, కొమరగిరిపట్నం, మునిపల్లి, ముక్తేశ్వరం, సమనస. | స్థానిక పాఠశాలలోని పేద విద్యార్థులకు స్కూలు బ్యాగులు, నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. |
| డెల్టా గన్నవరం, పి.గన్నవరం | ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు, బ్రెడ్ పంపిణీ చేశారు. |
| కాకినాడ | రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| | మహర్షి సాంబమూర్తి వికలాంగ బాలికల పాఠశాల విద్యార్థులకు ఒక నెలకు నిత్యావసర వస్తువులు అందచేశారు. |
| మాకవారిపాలెం | కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. |

| | |
|---|---|
| తుని | పేదవారికి దుస్తులు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. |
| యలమంచిలి | స్థానిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, సీలింగ్ ఫ్యాన్లను పంపిణీ చేశారు. |
| నర్సీపట్నం | వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. |
| తాడేపల్లిగూడెం | శ్రీ సచ్చిదానంద వెంకటేశ్వర అవధూత సాయి వృద్ధ సంక్షేమ ఆశ్రమంలో వృద్ధులకు బిస్కెట్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. |
| గుమ్మలూరు | అంగన్‌వాడి స్కూలులో పిల్లలకు పలకలు, పెన్సిల్ బాక్సులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. |
| తణుకు మెయిన్, ఆర్.పి.రోడ్, ఎస్.ఎస్.సి, బోస్‌రోడ్, ఓల్డ్‌టౌన్, రాజీవ్‌చౌక్, దువ్వ, సజ్జాపురం, ఇరగవరం, ఉండ్రాజవరం, పెరవలి, వేల్పూరు. | తణుకు మహాత్మాగాంధీ మున్సిపల్ ప్రైమరీస్కూల్‌కు వాటర్ ప్యూరిఫైయర్‌ను అందచేశారు. |

## గుంటూరు రీజనల్ ఆఫీస్









| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| గుంటూరు | స్థానిక బ్రాంచీలలో పనిచేస్తున్న టెంపరరీ స్టాఫ్ వందమందికి నూతన వస్త్రాలను అందచేశారు. |
| | దయా హృదయం సేవా సంస్థలోని అనాథ పిల్లలకు ఒక రోజు భోజనానికి అయ్యే ఖర్చును విరాళంగా ఇచ్చారు. |
| ఒంగోలు | RIMS ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| | ఉమా మనో వికాస కేంద్రంలో ఇన్‌వర్టర్ (బ్యాటరీ), 2 బర్నర్ల పెద్ద గ్యాస్ పొయ్యి, ప్రీతి మిక్సర్‌లను విరాళంగా అందచేశారు. |
| | ప్రభుత్వ బి.సి. బాలికల వసతి గృహానికి మంచినీటి శుద్ధి యంత్రానికి రూ॥25,000/– ఆర్థిక సహాయం అందచేశారు. |
| బెల్లంకొండ | పరివర్తన అనాథ ఆశ్రమంలో బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. |

| | |
|---|---|
| చిన్నగంజాం | స్థానిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు పంపిణీ చేశారు. |
| వినుకొండ | ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. |
| పెదరావీడు | విద్యార్థులకు స్వీట్లు, పెన్నులు పంపిణీ చేశారు. |
| ప్రత్తిపాడు | బొర్రావారిపాలెం మదర్‌థెరిస్సా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| గిద్దలూరు | వృద్ధులకు, వికలాంగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. |
| బెస్తవారి పేట | కా॥తారకనాథ్‌గారికి నివాళులర్పించారు. |
| ఆరుంబాక | కష్టమర్లకు మజ్జిగ పంపిణీ చేశారు. |
| కారేడు | స్థానిక ట్రైబల్ స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పేడ్స్, పెన్నులు, పంపిణీ చేశారు. |
| నకరికల్లు | అంధ మరియు అనాధ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. |
| సత్తెనపల్లి | పరివర్తన చెవిటి, మూగ, మానసిక ఆశ్రమ పాఠశాలకు క్వింటాలు బియ్యం అందచేశారు. |
| ఆర్‌బిఒ నరసరావుపేట, నరసరావుపేట మెయిన్, నరసరావుపేట ఎడిబి, నరసరావుపేట బజార్ | లూథెర్న్ స్కూలులో అంధ విద్యార్థులకు దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. |
| తెనాలి | స్థానిక కొత్తపేట బ్రాంచి ఆవరణలో కా॥తారకనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. |

## తిరుపతి రీజనల్ ఆఫీస్
























| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| తిరుపతి ఎ.ఒ.మెయిన్ బ్రాంచి | రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| | మధ్యాహ్నం అభయక్షేత్రంలో చిన్నపిల్లలకు, మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు. |
| | సాయంత్రం శ్రీ బాలాజీ తారక్‌భవన్‌నందు సమావేశం నిర్వహించి కా॥తారకనాథ్‌గారికి నివాళులర్పించారు. |
| | తిరుపతి మెయిన్ బ్రాంచిలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| రాజంపేట మెయిన్ | అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. |
| కడప (అర్బన్) రీజియన్ : | రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| కడప మెయిన్ | అనంతరం కా॥తారకనాథ్‌గారికి నివాళులర్పించారు. |
| కడప (అర్బన్) బ్రాంచీలు | బియ్యము మరియు ఇతర వంట సామాగ్రిని పరమాత్మ సేవా తపోవన ఆశ్రమానికి అందచేశారు. |
| జమ్మలమడుగు | పుర ప్రజల సౌకర్యార్థం 'బస్ షెల్టర్' నిర్మించారు. |
| మైదుకూర్ | నిర్మలా వికలాంగుల సేవా సమితి వారికి బియ్యం బస్తాలు అందచేశారు. |
| పులివెందుల | వీరనారాయణస్వామి అంధుల ఆశ్రమంలో రెండు బస్తాల బియ్యం అందచేశారు. |
| | నలుగురు విద్యార్థులకు స్కూల్ ఫీజులు, స్కూల్‌కి వెళ్ళి రావడానికి ఆటో ఖర్చులు ఒక సంవత్సరానికి ఇచ్చారు. |
| చిత్తూరు (రూరల్) రీజియన్ : మదనపల్లె | రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| మదనపల్లె లోకల్ యూనిట్స్ | ఎమ్‌పిపిఎస్, వెంకటేశ్వరపురం పాఠశాలనందు 200 మంది విద్యార్థులకు రూ. 25,000/-ల విలువైన పుస్తకాలు, ఆటసామాగ్రి పంపిణీ చేశారు. |
| బంగారు పాళెం | ప్రభుత్వ పాఠశాలనందు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. |
| పలమనేరు | మానసిక వికలాంగుల కేంద్రంలో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. |
| కలికిరి | ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. |
| వెంకటగిరికోట | స్థానిక అనాథ పాఠశాలలో అన్నదానం చేసి పండ్లు పంచారు. |

| | |
|---|---|
| వరదాయపాలెం | బ్రాంచిలో ఖాతాదారులకు పండ్లరసం, బిస్కెట్లు పంచారు. |
| సత్యవేడు | ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, పండ్లరసాలు పంచారు. |
| అరిమూతనపల్లి | ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. |
| కావలి, కావలి టౌన్ ట్రంక్‌రోడ్ | కావలి బ్రాంచిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం కా॥తారకనాథ్ గారికి ఘనంగా నివాళులర్పించారు. |
| వింజమూరు | ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి 9.5 గ్రేడ్ వచ్చిన 30 మంది విద్యార్థులకు లంచ్ బాక్సులు పంపిణీ చేశారు. |
| నెల్లూరు | 24-06-18 న నెల్లూరు బ్రాంచీలో కా॥కె.వి.ఎస్.ఎన్.మూర్తి,(వి.పి) కా॥గిరిధర్ (ఎజిఎస్), కా॥వి.వి.ప్రసాద్ (ఎజిఎస్), కా॥నారాయణ (ఒ.ఎస్) కా॥శ్రీనివాసరావు ఆర్ఎస్, నెల్లూరు ఆర్ఎమ్ శ్రీ బాబుగారు స్థానిక సభ్యులందరూ కా॥తారకనాథ్ గారికి నివాళు లర్పించిన అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| ఫతేఖాన్‌పేట, వేదాయపాలెం | నెల్లూరు లోకల్ యూనిట్స్ అంజన రూరల్ డెవలప్‌మెంట్, వాలంటీర్ ఆర్గనైజేషన్ నిర్వహిస్తున్న డాక్టర్ శివ అంధుల పాఠశాలకు రూ॥20,000/- విలువగల మిక్సర్ గ్రైండర్, 20 పరుపులు దుప్పట్లు విరాళంగా ఇచ్చారు. |

## కర్నూలు రీజనల్ ఆఫీస్







| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| కర్నూలు | నిరాశ్రయుల వసతి గృహములోని అనాథలకు దుప్పట్లు అందచేశారు. |
| | కీర్తన అనాధ శరణాలయంలో అనాధలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. |
| | ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. |
| | రక్తదాన శిబిరం నిర్వహించారు. |

# వీడ్కోలు సభ



హైదరాబాద్ A.O. 2 ఉపాధ్యక్షులు కా॥ఎం.రాధేశ్యాం జూన్ 30వ తేదీ పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా జూన్ 29వ తేదీన సికింద్రాబాద్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ ప్రాంగణంలో వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్‌బిఐఎస్‌యుహెచ్‌సి అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్ గారు హాజరయిన ఈ సభకు హెడ్‌క్వార్టర్స్ ఆఫీస్ బేరర్స్, డిజియస్‌లు, ఉపాధ్యక్షులు, మాడ్యూల్స్ ఆఫీస్ బేరర్స్ కూడ అతిథులుగా పాల్గొన్నారు. అందరూ కా॥రాధేశ్యాంతో తమకు గల మంచి అనుభవాలను, అనుబంధాన్ని సభికులతో పంచుకున్నారు.

కా॥రాధేశ్యామ్ జూన్ 16, 1958న రామారావు, అనసూయ దంపతులకు గుంటూరులో జన్మించారు. 1980లో ఎడిబి నరసరావుపేట బ్రాంచ్‌లో తన బ్యాంక్ జీవితాన్ని ప్రారంభించారు. తరువాత కాలంలో కారుమంచి, బిహెచ్ఇఎల్ BHEL (R&D) బ్రాంచీలలో లోకల్ సెక్రటరీగా యూనియన్‌లో తన బాధ్యతలను నిర్వహించారు. అప్పట్నుండే సభ్యుల సమస్యలపై పనిచేయటమే కాకుండా వారికి మార్గదర్శిగా నిలిచేవారు. ఒక కుటుంబ సభ్యునిలాగా వ్యక్తిగత సమస్యలను కూడ పరిష్కరించేందుకు తోడ్పడేవారు. 2009లో జరిగిన యూనియన్ జనరల్ బాడీలో రీజనల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. 2014లో జరిగిన వర్కింగ్ కమిటీలో హైదరాబాద్ మాడ్యూల్-1 అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా కో ఆప్ట్ చేసుకోబడ్డారు. తర్వాత 2016 హైదరాబాద్‌లో జరిగిన జనరల్ బాడీలో ఉపాధ్యక్షులుగా పదోన్నతి పొందారు.

కా॥ఎన్.రాధాకృష్ణన్‌గారు మాట్లాడుతూ తనకు కా॥రాధేశ్యామ్‌తో ఎంతో అనుబంధం ఉందని, ఎన్నో మంచి విషయాలను చర్చించుకునే వారమన్నారు. బ్యాంకు ఉద్యోగమే కాకుండా సామాజిక సమస్యల పట్ల కూడ బాగా స్పందించే వారన్నారు. తనకు తెలిసిన విషయాలను అందరితో పంచుకోవటం ద్వారా తన చుట్టు ప్రక్కల వారికి కూడ ఆ విషయాలపట్ల ఆసక్తిని కలిగించేవారన్నారు.

కా॥రాధేశ్యాం 2009లో విజయవాడలో జరిగిన 21వ జనరల్ బాడీలో హైదరాబాద్-1 రీజనల్ సెక్రటరీగా ఎన్నికయినప్పటి నుండి ఆయనతో కలిసి పనిచేసిన తనకు ఆయన ఎంతో ఆప్తుడని హెడ్‌క్వార్టర్స్ డిజియస్ కా॥ శ్రీనివాసశర్మగారు గుర్తుచేసుకున్నారు.

హెడ్ క్వార్టర్స్ డి.జియస్. కా॥శ్రీరాం మాట్లాడుతూ మాడ్యూల్ వైస్ ప్రెసిడెంట్‌గా, ఒక మిత్రుడిగా కా॥రాధేశ్యాంతో పనిచేసిన రోజుల్ని తాను మరచిపోలేనన్నారు. ముఖ్యంగా 2016లో హైదరాబాద్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశం అత్యంత విజయవంతంగా, గుర్తుండిపోయేలా జరపటంలో కా॥రాధేశ్యాం పాత్ర కూడా వుందన్నారు.

SBIOA నాయకులు కా॥ఆంజనేయులు మాట్లాడుతూ కా॥రాధేశ్యాంలోని ప్రత్యేక లక్షణాలే ఆయనను సభ్యులకు చేరువచేశాయన్నారు. సికింద్రాబాద్ రీజియన్‌లోని అనేక బ్రాంచీల లోకల్ సెక్రటరీలు, సభ్యులు పాల్గొని కా॥రాధేశ్యాంను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భముగా కా॥ రాధేశ్యామ్ మాట్లాడుతూ "స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్‌లో సభ్యునిగా పనిచేయడమే అదృష్టం. అటువంటి సంస్థలో రీజనల్ సెక్రటరీగా, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీగా, వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేసే అవకాశం రావడం చాలా సంతోషాన్ని, తృప్తిని ఇస్తున్నది. రీజనల్ సెక్రటరీగా పనిచేసిన రోజులు నా జీవితంలో మర్చిపోలేనివి. సభ్యులకు సేవలందించడంలో రీజనల్ సెక్రటరీ పాత్ర ఎంతో కీలకమయినది. సభ్యుల సమస్యలు మాడ్యూలు నాయకత్వం దృష్టికి తీసుకురావడం, ఆ సమస్యలు పరిష్కారం అయినపుడు కలిగే ఆనందం మాటలలో చెప్పలేనిది. నాకు సభ్యులకు సేవ చేసే అవకాశం కలిగించిన యూనియన్ అధ్యక్షులు కా॥యన్.రాధాక్రిష్ణన్ గారికి ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.యస్.ఆర్. శర్మ గారికి సభాపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నాకు 2016, హైదరాబాద్ జనరల్ బాడీ సమావేశం ఏర్పాట్లలో ముఖ్య భూమికను అప్పగించి యూనియన్‌కు నావంతు తోడ్పాటు అందించాననే తృప్తిని మిగిల్చిన మన ప్రధాన కార్యదర్శి గారికి మరొకసారి ధన్యవాదములు.

నేను వ్యక్తిగతంగా వామపక్ష ఆశయాలకు, సిద్ధాంతాలకు ఆకర్షితుడనైనా నా యూనియన్ కెరీర్‌లో మాత్రం యూనియన్ సిద్ధాంతాలకు లోబడే సేవలందించాను తప్ప, వ్యక్తిగతాన్ని యూనియన్‌తో కలిపి ఎటువంటి ఇబ్బందులు తీసుకురానందుకు తృప్తిగా ఉంది" అని సభ్యుల హర్షధ్వానాల మధ్య పేర్కొన్నారు.

కా॥రాధేశ్యాం పదవీ విరమణ సందర్భంగా విజిలెంట్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నది. ఆయన రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరుకుంటున్నది.



## NATURAL BLOOD PURIFIERS : 8 FOODS YOU MUST ADD TO YOUR DAILY DIET TO PURIFY BLOOD

Your blood is responsible for a lot of things; ranging from transporting oxygen, hormones, sugar, fats and cells to your immune system to cleansing your body system and further keep it moving. **Toxins are stored in our body on a daily basis** through certain types of foods, pollution and stress among other factors. **Detoxification process boosts the immune system, improves the skin and regulates healthy changes.** While your lungs, kidneys and liver do a great job of purifying your blood naturally, there are foods that may make the job slightly easier. Before that, we'd like to bring your attention towards why it is important to detoxify and cleanse blood :

- You will be less prone to skin problems like acne, blemishes and dry and unhealthy skin, all of which indicate impurities present in the blood.
- Blood cleansing also helps eliminate the risk of various health and skin conditions that are caused by impure blood, which include allergies, headaches, nausea, etal.
- A healthy blood supply impacts major organs and their functions. Kidneys, heart, liver, lungs and lymphatic system are all dependant on a healthy blood count.
- Blood cleansing is important for uninterrupted transportation of gases like carbon dioxide and oxygen to and from the lungs and the rest of the body.
- Blood purification process helps to regulate your body's pH value, water balance and temperature.
- Healthy blood contains white blood cells that help minimise blood loss from an injury and ensure a healthy platelet count.

**Here are foods that may help stimulate the blood purification process :**

### 1. Broccoli

Broccoli is said to be one of the best natural blood purifiers that helps remove toxins from the body. This veggie comes loaded with calcium, vitamin C, omega-3 fatty acids, dietary fibre, potassium, manganese, phosphorus and glucosinolates. Regular consumption of broccoli ensures loading up on antioxidants that help detoxify blood and boost the immunity system. Toss it in your salads and include it in your everyday delicacies. Here's how you can include more broccoli in your diet.

### 2. Fresh Fruits

Fruits like apples, plums, pears and guavas have pectin fibre that is useful in cleansing blood. They not only bind with excess fats in your blood but also with heavy metals and other harmful chemicals or waste and remove them efficiently. Moreover, the lycopene glutathione found in tomatoes is useful for eliminating waste and chemicals. Don't forget to add a bunch of berries like strawberries, blackberries and cranberries to your diet that help keep your liver health in check.

### 3. Green Leafy Vegetables

You may not be a fan of green leafy vegetables, but let us tell you that these veggies are loaded with essential nutrients and antioxidants that keep diseases at bay. Choose from kale, lettuce, spinach and mustard greens to ensure a healthy blood flow. These greens are responsible to increase enzymes in the liver that help promote the blood detoxification process.

### 4. Beetroot

Beetroot is said to be a natural source of nitrates and antioxidant betalains that can reduce inflammation and oxidative damage in the liver. Most studies have shown that beetroot juice helps increase the production of enzymes that naturally detoxify the body. Add beetroots to your salad bowls or desserts.

### 5. Jaggery

A popular sugar alternative mostly found in Indian households is known to be a natural blood purifier. This unrefined sugar has fibre that helps cleanse the digestive system, prevents constipation and expels waste from the body. The high iron content in jaggery helps restore haemoglobin levels and keeps healthy blood flowing in the body. Moreover, it is known to eliminate clotted blood from the body, further helping cleanse blood.

### 6. Water

Water is one of the most common and simplest natural blood purifiers. Kidneys flush out toxins from the blood through urine and water is your best bet to help stimulate this process. Water expels all the harmful chemicals and toxins in your body and help the organs function well. According to Ayurveda, an ideal way to use water as a blood purifier is to store some warm water in a copper vessel overnight and drink it the next day on an empty stomach. The copper tends to cool your liver down from excess work it's done to detoxify your blood and the water helps stimulate the waste elimination process.

### 7. Turmeric

Turmeric is one of the best natural healers that help fight inflammation. It can help promote liver function. Its curcumin compound is known to be the fighter for most problems in our body. Turmeric milk, recommended by most experts, generates red blood cells besides piling your body with essential nutrients and acting as a health tonic.

### 8. Lemon

Warm water with lemon is said to promote the breakdown of fat and also tends to ease the load on your kidneys, while the vitamins and minerals in the lemons help detox your blood and overall body system.

Go on and add these essential foods in your daily diet and make sure you have a healthy and purified blood system.

## WOW-WOMAN OF WONDER



### NARGIS SHIRAZI

Nargis Shirazi of UGANDA is passionate about sexual and reproductive health and rights and using the arts to raise awareness and influence change. She has used human-centered design to understand the needs of young people and has spoken on various national and international platforms about youth involvement, girl's rights, and male involvement in family planning. In 2013, Nargis wrote a play depicting a world where men could get pregnant, leading her to be named to Melinda Gates' list of most inspiring women. Nargis believes that everyone has a part to play to change the lives of girls and young women.

Nargis represents the new generation of family planning leaders by thinking out of the box. Nargis has always focused on creative ways to air out the voices of youth.

When she motions me to her office, her strides are as energetic as her speech because she is full of passion for her community.

It is this very energy that Nargis Shirazi exudes in her work as a lecturer, entrepreneur, and health educator and promoter. At 28, she is living her dream and describes her life as a testimony that nothing is impossible.

"If you dream and believe it, then you go for it!" she asserts.

One of her dreams that came to life is the Woman to Woman Foundation (WWF), an organization that ensures girls in rural areas are provided with sanitary pads and empowered with sexual and reproductive health education—in lieu with keeping them in school.

She also works with the International Health Sciences University as a community-based consultant. Shirazi also founded Creative Arts Targeting Community Health (CATCH), a health promotion and education platform that uses music dance and drama to educate communities about reproductive and sexual health rights.

This dream was nurtured during her childhood. She recalls that when she was asked what she wanted to become in future and she would say: "I want to change the world. I don't know how, but I want to."

And thus began her soul searching in school at Gayaza High School, where she multitasked in drama, athletics and was also a prefect. Shirazi recalls that she was called "the unbeatable" in school.

### A FIRE BALL OF COMMUNITY CHANGE

As a driven, charismatic and confident person, Shirazi then resolved to empower the weak in her community, especially women.

"It was here [Gayaza] that I realised my calling was to change people's lives. I am passionate about people. I receive my joy when I see a hurting person totally transformed into a person society least expected them to," she says.

Thereafter, Shirazi, in line with her dream, pursued Community Psychology at Makerere University to further understand how best to serve the community. After university, she went to Old Mulago hospital complex and trained in abnormal psychology such as: manic depression, multiple personality disorder, paranoia and post traumatic disorder. But she felt there was something missing even then.

Of medium height, fair complexion and small frame, Shirazi is a beautiful woman with a mission to help, as seen in the way she gestures animatedly about causes she believes in –women's rights, men's involvement in family planning, health promotion and youth involvement.

Determined to make a difference, in 2008 Shirazi pursued a master's in Public Health at the International Health Sciences University (IHSU), where she is currently working as a consultant and lecturer. She has worked here for a year.

However, upon completing her masters, she had a stint at United Nations Development Programme in Isingiro district, where she worked as a global health corp for one year in social justice and health equity – teaching girls about sexual and reproductive health rights.

### Woman to woman

"When I was still working with the UN, we had something called Girls Role Model day. I went to two schools to inspire girls on issues such as why education is important, why it is important to focus on books, but I realised there was a gap," she recalls.

Shirazi says those children were already exposed to sex and were getting information from somewhere else, which was not realistic. "So my inspiration was to talk to young girls about protection," she explains how Woman to Woman Foundation was birthed.

"It is about time Ugandans realised that there is a problem and we have the potential to solve our problems. We need to start a movement of change and we do not deal with one problem but all problems holistically," says the founder of WWF that started last November.

In keeping with her dream, Shirazi's foundation partnered with AfriPads, the producers of reusable pads, to distribute sanitary towels to girls in rural areas. And pupils of Nyakamuri Primary School in Isingiro have been one of the beneficiaries.

Her Role models includeNelson Mandela: imprisoned for 27 years for freedom for his people; Nick Vujicic: a Serbian-Australian evangelist and motivational speaker with a rare disorder characterized with the absence of all the four limbs and Wangari Mathai: Kenyan environmental and political activist.

A really strong woman accepts the war she went through and is ennobled by her scars!

**K. Shravya Rav,** Vigilant Committee Member

## e-CIRCULARS ISSUED DURING JUNE - 2018

"ELECTRONIC WASTE (E-WASTE) MANAGEMENT POLICY-2016 "OF STATE BANK OF INDIA"
IT/GLOBALIT-SC/3/2018 - 19 DATED 01/06/2018

"YONO (PROJECT LOTUS INITIATIVE) E2E DIGITIZATION DIGITAL "SAVINGS BANK ACCOUNT AND REGULAR SAVINGS BANK" ACCOUNT (BRANCH ASSIST) FOR EXISTING CUSTOMERS"
R&DB/DB&NB-YONO/6/2018 - 19 DATED 02/06/2018

"IDENTIFICATION OF RED FLAGGED ACCOUNTS (RFA) THROUGH" LLMS"
CCO/CPPD-ADV/26/2018 - 19 DATED 02/06/2018

"FINANCIAL INCLUSION: ISSUE OF RUPAY DEBIT CARDS TO "PMJDY CUSTOMERS UNDER BULK MODE (CHANGE IN PROCESS" OF DELIVERY)"
NBG/FIMF/BC/CSP/4/2018 - 19 DATED 06/06/2018

"CODE OF CONDUCT FOR EMPLOYEES OF STATE BANK OF INDIA:" EXPRESSING VIEWS IN SOCIAL MEDIA"
CDO/E&BC/SM/1/2018 - 19 DATED 08/06/2018

"STATE BANK OF INDIA COMPENSATION POLICY – 2018 (BANKING "SERVICES) – REVIEW"
R&DB/BOD-BO/6/2018 - 19 DATED 11/06/2018

"NATIONAL PENSION SYSTEM (NPS) CAMPAIGN FOR SINGLE "WINDOW OPERATORS/ MAKERS 'NPS KE VIRAAT'"
NBG/PBU/MCS-NPS/4/2018 - 19 DATED 12/06/2018

"MASTER CIRCULAR PRIME MINISTER'S EMPLOYMENT GENERATION" PROGRAMME (PMEGP)"
NBG/SMEBU-PMEGP/9/2018 - 19 DATED 15/06/2018

AGRI BUSINESS: AGRI GOLD LOANS – RISK MITIGATION MEASURES
NBG-AB-IC&GL/ABU-ICGL-"GOLDLOAN/3/2018 - 19 DATED 18/06/2018

THE FUGITIVE ECONOMIC OFFENDERS ORDINANCE, 2018
CDO/LAW-FEO/1/2018 - 19 DATED 18/06/2018

"ANTI-MONEY LAUNDERING (AML)/ COMBATING FINANCING OF "TERRORISM (CFT) GUIDELINES FOR OPERATING UNITS: JUNE 2018"
RIT&S/AML-CFT-MEASURES/3/2018 - 19 DATED 19/06/2018

PMAY-CLSS (URBAN) : MODIFICATIONS
NBG/RE,H&HD-HL/15/2018 - 19 DATED 20/06/2018

"BANKING REGULATION ACT, 1949 DEPOSITORS EDUCATION AND" AWARENESS FUND (DEAF) SCHEME,2014- OPERATIONAL "GUIDELINES- PAYMENT OF INTEREST"
R&DB/BOD-BO/7/2018 - 19 DATED 21/06/2018

"BANK'S POLICY ON MULTI-CITY (PAYABLE AT PAR) CTS-2010 "STANDARD CHEQUES"
R&DB/BOD-BOD/10/2018 - 19 DATED 22/06/2018

"PERSONAL BANKING: CAR LOAN PAYMENT OF SERVICE CHARGES "TO CAR DEALERS, DSES & ALCS MODIFICATION"
NBG/PBU/AL-AUTOLOAN/7/2018 - 19 DATED 25/06/2018

RUPEE PREPAID CARDS: REVISED GUIDELINE
R&DB/CS&NB-PPI/9/2018 - 19 DATED 25/06/2018

MASTER CIRCULAR ON BANKER'S CHEQUE
NBG/S&P-BC/2/2018 - 19 DATED 26/06/2018

SOP - ONLINE CREATION OF CHARGE ON LAND
NBG/ABU/PDM-KCC/8/2018 - 19 DATED 27/06/2018

GOLDAPPRAISERS - PAYMENT OF APPRAISAL CHARGES
NBG-AB-IC&GL/ABU-ICGL-"GOLDLOAN/4/2018 - 19 DATED 27/06/2018

"SALARY PACKAGE ACCOUNTS FUNCTIONALITY OF MOBILISER "CODE IN CBS"
NBG/PB/C&ITU-CSP/3/2018 - 19 DATED 29/06/2018

"REHBU: HOME LOANS AND HOME TOP-UP LOANS SHORT TERM "TAKEOVER CAMPAIGN WAIVER OF PROCESSING FEE UP TO "31.08.2018"
NBG/RE,H&HD-HL CAMPA/16/2018 - 19 DATED 30/06/2018

"STANDARD OPERATING PROCEDURES (SOP) SBI INTERNET "BANKING TRANSACTIONS"
R&DB/DB&NB/DP-INB/11/2018 - 19 DATED 30/06/2018

REPORTING OF FRAUDS
R&DB/BOD-FMC/21/2018 - 19 DATED 30/06/2018

## FASCINATING FACTS

- A hummingbird's heart beats at over a 1,000 times a minute.
- Dragonflies have 6 legs but can't walk.
- A crocodile can't move its tongue.
- In 1878 the first telephone book made contained only 50 names.
- Popcorn was invented by the Aztec Indians.
- An average person will spend 25 years asleep.
- Hippopotamuses have killed more people in Africa than any other animal.
- An elephants ears are used to regulate body temperature.
- The Arctic Ocean is the smallest in the world.
- The most common mental illnesses are anxiety and depression.
- The word laser stands for 'Light Amplification by Stimulated Emission of Radiation'.
- Crocodiles never outgrow their enclosure.
- Reindeer hair is hollow inside like a tube.
- Your skin is the largest organ making up the human body
- Cows don't have upper front teeth.
- The coins thrown into the Trevi fountain in Italy are collected for charity.

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

**Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.**
**Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.**